

వివరాలు మెయిన్‌లో

## యాదాద్రి జిల్లా విద్యాశాఖను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలి


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 05 జూన్ , 2026 | పేజీలు : 07


# ప్రజా భాగస్వామ్యం కీలకం

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**ప్రతి కుటుంబం ఒక మొక్క నాటి సంరక్షించాలి**

**గ్రామసభలో పిలుపు**

**గ్రామాలు స్వచ్ఛ పురస్కారాలు సాధించేలా అందరూ కృషి చేయాలి**

**స్వయం ఉపాధి చేపట్టాలనుకునే మహిళా సంఘాలకు రుణాలు అందజేస్తాం**



**ప్రజాపక్షం/చండూరు:** పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజాపాలప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.జూన్ 12 వరకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించిన కలెక్టర్, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చెత్త బుట్టలను ఏర్పాటు చేశామని, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. గ్రామాలు స్వచ్ఛ పురస్కారాలు సాధించేలా అందరూ కృషి చేయాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు వంటి ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. స్వయం ఉపాధి చేపట్టాలనుకునే మహిళా సంఘాలకు రుణాలు అందజేస్తామని తెలిపారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు కందులు, పెసర్లు, మినుములు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీటి నాణ్యతను విలేజ్ వాటర్ లెవల్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ గ్రామపంచాయతీకి 500 ప్లేట్లు, 500 గ్లాసులను విరాళంగా అందజేశారు.అనంతరం కలెక్టర్ గ్రామంలోని ఇంకుడు గుంతలు, నర్సరీలను పరిశీలించి తన తల్లి పేరుతో రావి మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డీపీఓ శంకర్ నాయక్,తహసీల్దార్ రవికాంత్ శర్మ,ఎంపీడీవో బండారు యాదగిరి, వ్యవసాయ శాఖ అధికారులు, సర్పంచ్ బోయపల్లి సునీత, ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పవన్ సభ పెట్టడం సరైన సమయం కాదు

**ఎపి అభివృద్ధి చూసుకోవాలి.. తెలంగాణ వైపు రావొద్దు**

**చిట్ చాట్‌లో మండలి చైర్మన్ గుత్తా**



**ప్రజాపక్షం/నల్లగొండ :** పవన్ కళ్యాణ్ సభ పెట్టడం సరైన సమయం కాదు..ఓ వైపు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుగుతుంటే పవన్ సభ ఏంటి అని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు.గురువారం నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా చిట్ చాట్ లో మాట్లాడారు.పవన్ భాష తీరు సరిగా లేదని చంద్రబాబు,కూటమి నేతలు అమరావతి బ్రహ్మండమైన రాజధాని అంటున్నారని అందుకే సీఎం,డిప్యూటీ సీఎం,మంత్రులు అమరావతి లోనే నివాసం ఉండాలన్నారు.తెలంగాణ కన్నా ఏపీలో ఎక్కువ సోర్స్ ఉన్నాయని సముద్ర తీరం రకరకాల పోర్టులు ఉన్నాయని ఏపీ అభివృద్ధి చూసుకోవాలి తప్ప తెలంగాన వైపు చూడొద్దన్నారు.తెలంగాణలో విద్వేషాలు పెట్టే ప్రయత్నం చేయొద్దని సూచించారు. తెలంగాణలో 75 ధాన్యం సేకరణ పూర్తి అయిందని ధాన్యం కొనుగోళ్లకు కేంద్రం సహకరించడం లేదని అందువల్లే కొంత ఆలస్యమైందని తెలిపారు.పంట మార్పిడి వైపు రైతులు దృష్టి సారించాలి. వరి ,పత్తి తప్ప ఏ పంటలు పండించడం లేదని పేర్కొన్నారు.

## హుజూర్‌నగర్‌లో నూతన బస్టాండ్‌కు స్థల పరిశీలన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్‌లో అత్యాధునిక హంగులతో నిర్మించనున్న నూతన బస్టాండ్ నిర్మాణం కోసం కావాల్సిన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలంగాణ ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్‌తో కలిసి ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో నూతన బస్టాండ్‌కు కావాల్సిన స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు మూడుకోట్ల రూపాయల అంచాన వ్యయంతో హుజూర్‌నగర్‌కు హైటెట్ బస్టాండ్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు సలువ నాగలక్ష్మి , చంద్రశేఖర్, కవిత బాబురావు, ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ , కంట్రోలర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గ పల్లెలకు

# బస్సుల్లేవు..



వివరాలు మెయిన్‌లో



వివరాలు మెయిన్‌లో



**రాజమహేంద్రవరం నుంచి కోదాడకు చేరిన అను మానాస్పద సరుకు**

**అక్రమ సారా తయారీ కోణంలో దర్యాప్తు ప్రారంభం**

# ఆర్‌టిసి కార్గోలో పటిక కలకలం



## గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామ సమగ్రాభివృద్ధే మా లక్ష్యమని సర్పంచ్ సుందరి రామారావు అన్నారు. గురువారం మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభకు నోడల్ అధికారిగా ఎంపిఓ బీస్ రాజేశ్వరి నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామ సమగ్ర ప్రగతికి, అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దాసరి అంజయ్య, పంచాయితీ కార్యదర్శి గీత, ఉపసర్పంచ్ పొడపంగి స్వాతి ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని చొప్పరి వారిగూడెంకు చెందిన చొప్పరి చందు బుధవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించడంతో బిఆర్ఎస్ నాయకులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చేతికి అందివచ్చిన కొడుకు ఆకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోవడంతో తల్లిదండ్రులను మరామర్శించి ఓదార్చారు. అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎత్తపు మధుసుదన్ రావు ,మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న , యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉజ్జిని అనిల్ రావు 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని డిఎస్‌పి ప్రసన్నకుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండలంలోని అనాజీపురం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభను గ్రామ సర్పంచ్ అనుములపూరి నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన పలు సమస్యలపై స్థానిక ప్రజలతో అధికారులు చర్చించారు. నోడల్ అధికారిగా ఎంపిడిఓ జానయ్య వ్యవహరించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ రాములు, ఏపిఓ రవి, ఉపసర్పంచ్ చెన్ను స్వప్న భరత్ రెడ్డి, ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆచరణలో శూన్యం.. మాటలు ఘనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎన్నికల వేళ విద్యార్థులకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీలు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన పాలకులు, అధికారంలోకి వచ్చాక కనీసం ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు కూడా ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ధ్వజమెత్తారు. గురువారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో జే.శ్రీనివాస్‌శర్మని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడుతూ నిధుల విడుదలపై ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్ల విద్యా రంగం సంక్షోభంలో పడిందన్నారు. హైడ్రా ప్రాజెక్టులకు వేల కోట్లు కేటాయించే ప్రభుత్వానికి, భావి భారత పౌరుల ఫీజుల కోసం నిధులు సమకూర్చలేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇకనైనా కాలేజీ యాజమాన్యాలతో డిప్యూటీ సీఎం జరిపిన చర్చల నిర్ణయాలను అమలు చేసి, బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వర రావు, దాసరాజు జయరాజు, సత్య ప్రకాష్ నాయుడు, కొమ్మరాజు వెంకట్, కుంచం రాజకుమార్, పరికె భరత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆనాటి నిర్లక్ష్యానికి నాగరాజు జీవితమే సాక్ష్యం..



### కలెక్టర్‌తో మాట్లాడి ఉద్యోగం ఇప్పిస్తాం- ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్వరాష్ట్ర ఉద్యమంలో అంగవైకల్యం పొందిన పిడమర్తి నాగరాజును ఆనాటి ప్రభుత్వం గాలికొదిలేసి తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని శాసనమండలి సభ్యులు కెతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి అతిథి గృహంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు చేసిన సభలో నాగరాజును శాలువాలు, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైలు కింద పడి రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయినా ప్రాణాలతో బయటపడటం దైవలీల అని, అలాంటి త్యాగధనుడికి అప్పటి పాలకులు ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు.నాగరాజు ఆశ్రిత కుటుంబం పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడతానని చెప్పారు. సమస్య పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అయినా సరే ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించే బాధ్యత తను తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ సదస్సులో సామాజికవేత్త డాక్టర్ రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు మాదుగుల శ్రీనివాస్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర్లు, టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతికుమార్, మాల మహానాడు నాయకులు అభినవ్, నీలకంఠ నాయక్, జేఏసీ నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు.

## స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటల కొనుగోలు చేపట్టాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడుకునేందుకు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ఫార్ములా ప్రకారం ప్రభుత్వమే అన్ని పంటలను కొనుగోలు చేయాలని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. పార్టీ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించి డీఆర్ఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని ఆరోపించారు. దేశంలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు ఎరువుల ధరలను విపరీతంగా పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులన్నింటికీ మద్దతు ధర కల్పించి రైతులకు భరోసా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా నాయకులు ఆశీర్వాదం, భరత్, మారయ్య, వెంకటయ్య, ఇమ్మానియేల్, రామకృష్ణ, శేఖర్, పుల్లయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్



**ప్రజాపక్షం/చివ్వెంల :** స్థానిక సమస్యలపై, అసాంఘీక కార్యకలాపాలపై, ఆకతాయిలపై సమాచారం ఇవ్వడంలో ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని ఒక పోలీస్ అని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా గురువారం మండలంలోని కుడకుడ గ్రామం నందు నిర్వహించిన గ్రామసభలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలు, సమాజం అభివృద్ధికి ప్రభుత్వాలు విశేష కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. గ్రామం, సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరితగతిన వాటికి పరిష్కారం చూపడం కోసం ఈ గ్రామ, వార్డు సభలు ముఖ్య ఉద్దేశ్యమని, అధికారులు ప్రజల వద్దకు వచ్చి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి, స్థానిక కౌన్సిలర్, హెల్త్ సెంటర్ వైద్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామాధికారులు, స్థానిక ఎస్ఐ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో పుల్లారావు అకాల మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిరుపేద కుటుంబానికి చెందిన రాపోల్ పుల్లారావు (47) వడదెబ్బకు గురై మంగళవారం కన్నుమూశారు. మిర్యాలగూడ టౌన్ 40వ వార్డు శాంతినగర్ పరిధిలో నివాసముండే పుల్లారావు గత 17 సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లోనే ఉంటూ గుమాస్తాగా జీవనం సాగిస్తున్నాడు. గత మూడు రోజులుగా ఎండల తీవ్రత అసాధారణంగా పెరగడంతో ఆయన వడదెబ్బకు గురై అకస్మాత్తుగా మరణించాడు. పుల్లారావు మృతితో భార్య రజిత, ఇద్దరు చిన్న పిల్లలు ఒంటరివారయ్యారు. సంపాదించే వ్యక్తి లేకపోవడంతో ఆ ఇంట్లో పూట గడిచే పరిస్థితి కూడా లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో 40వ వార్డు కాలనీవాసులు, మృతుడి బంధువులు ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న పుల్లారావు కుటుంబాన్ని మానవతా కోణంలో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుని భార్య రజిత పేరిట ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ పరంగా తగిన ఆర్థిక సాయం అందించి, ఆమెకు ప్రభుత్వ ఉపాధి కల్పించడం ద్వారా ఆ చిన్న పిల్లలను ఆదుకోవాలని వార్డు ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విశ్వామిత్ర ఎరువుల షాప్ రికార్డుల పరిశీలన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వ్యవసాయ రంగంలో వ్యాపారుల మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొనిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి తనిఖీలు చేపట్టారు. గురువారం మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం.ఋషేంద్రమణితో కలిసి పట్టణంలోని విశ్వామిత్ర ఎరువుల దుకాణాన్ని సందర్శించి, అక్కడ విక్రయిస్తున్న రసాయన ఎరువుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. వ్యాపారులు ఎరువుల కొనుగోలు రశీదులను తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలన్నారు. తనిఖీల్లో ఎటువంటి లోపాలు, తేడాలు ఉన్నా ఫెర్టిలైజర్ కంట్రోల్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామములో వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం.ఋషేంద్రమణి, ఏఈఓ నాగయ్య, అన్నారం గ్రామ రైతులు పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు.

## మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీ నిరుద్యోగ యువతకు 202526 సంవత్సరమునకు గాను అర్హులైన మైనార్టీ యువతీ యువకులు గెస్ట్ సర్వీస్ అసోసియేట్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు సూర్యాపేట జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులు మైనార్టీ (ముస్లిం) అయి ఉండాలి, ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని, అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50లక్షల ఆదాయం కలిగి ఆదాయ ధృవీకరణ పత్రం మీసేవ ద్వారా జారి చేసినదై ఉండాలన్నారు. కోర్సుకు తగిన విద్యార్హత కలిగి ఉండాలని, గతంలో ప్రభుత్వం నుండి ఏదైన వృత్తి విద్యలో శిక్షణ పొందినవారు అనర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు అర్హత పత్రములతో దరఖాస్తులను సూర్యాపేట జిల్లా మైనార్టీ కార్యాలయంలో తేది.09.06.2026లోగా ఆఫీసు పనివేళల్లో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 9492611057, 9666499929ను సంప్రదించాలని కోరారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సంతోష్ కిరణ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా గురువారం మండలంలోని దోరకుంట గ్రామంలో సర్పంచ్ పాలకి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన హాజరై మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు. ఎస్.ఐ.ఆర్ సర్వేలో తమ యొక్క ఓటర్లను మ్యాపింగ్ చేయటం జరుగుతుందని అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షరీఫ్, హార్టికల్చర్ అధికారి ఝూన్సీ, ఏపిఎం వెంకన్న, ఏపిఓ టానియా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణ, వైస్ సర్పంచ్ పత్తిపాక రమాదేవి, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, లైన్‌మెన్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాడిగేదె మృతి



**ప్రజాపక్షం/రామన్నపేట :** గాలి దుమారం రావడంతో ట్రాన్స్ ఫార్మర్ మెయిన్ వైరుతెగి పాడి గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేస్తుంది. వివరాల ప్రకారం మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన నాగులంచ శేఖరయ్య తన వ్యవసాయ భూమిలో గేదెలను మేపుతుండగా అకస్మాత్తుగా గాలి దుమారం రావడంతో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ మెయిన్ వైర్ తెగి గేదెపై పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపారు. విద్యుత్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. పాడి గేదే ఖరీదు దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని రైతు కోరారు.

## కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మచ్చ నరసింహని కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా,ఈదుల కంటి హనుమంతు రెడ్డి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రామంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ,పార్టీ అభివృద్ధికి వారు విశేషంగా కృషి చేయాలని కోరారు.



## పర్యావరణ పరిరక్షణతోనే ఉజ్వల భవిష్యత్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని 29 వ వార్డ్ బంగారుగడ్డ, 3వ వార్డ్ తాళ్ళగడ్డ వార్డులో పర్యావరణ వారోత్సవాల ప్రత్యేక వార్డు సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలనప్రగతి ప్రణాళిక ద్వారా క్షేత్ర స్థాయిలో వార్డులు, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డులోని ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు వార్డు పరిధిలోని డ్రైనేజీల పూడికతీత పనులను, నీటి నిల్వలు లేకుండా యాంటీ లార్వా ఆపరేషన్లను తక్షణమే చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ రహిత వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీజ రెడ్డి, వార్డు కౌన్సిలర్స్ జావిద్, బంటు పద్మ లక్ష్మీ నారాయణ, వార్డు అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని గురువారం యాదగిరిగుట్ట తాహాసిల్దార్‌కి బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మేమరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వలన అనేక కాలేజీలు ఇప్పటికే మూతపడ్డాయాన్నారు. మరికొన్ని మూతపడే ప్రమాదంలో ఉన్నాయని, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాకపోవడం వలన విద్యార్థులకు ఇచ్చే మెమోలు, టీసీలు ఇవ్వకుండా యజమాన్యాలు ఇబ్బందుల పాలు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలకు కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేస్తున్నది కానీ భారత పౌరులైన విద్యార్థులకు ఎందుకు నిధులు విడుదల చేయడం లేదు అని ప్రశ్నించారు. తక్షణమే ఈ నెల 12వ తేదీ వరకు విద్యార్థులకు సంబంధించిన అన్ని ఫీజు బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, గీతా పనివరాల సంఘం జిల్లా సభ్యులు బబ్బూరి శ్రీధర్, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పాకాల పాటి రాజు, కార్యదర్శి పబ్బాల స్వామి గీతా పనివారల సంఘం మండల అధ్యక్షులు గుండు వెంకటేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు కంసాని రాము, నాయకులు ఆనంతుల నరసింహ, కంబాల జాంగిర్, బొమ్మిడి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు ధ్వంసమైన సోలార్ పలకలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో ఉన్న సోలార్ విద్యుత్ ప్లాంట్కు ఇటీవల వీచిన ఈదురుగాలులు భారీ నష్టం మిగిల్చాయి. 2021లో 120 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్లో 230 ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి రామన్నపేట 132/33 కేవీ సబ్‌స్టేషన్కు సరఫరా చేస్తున్నారు. అయితే ఇటీవల సంభవించిన బలమైన గాలులకు ప్లాంట్లోని పలుచోట్ల సోలార్ టేలార్, ప్యానెల్లు ధ్వంసమయ్యాయి.ప్రాథమిక అంచనాల ప్రకారం ప్లాంట్లో సుమారు 50 శాతం మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.దీంతో 7 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారు. గాలుల వేగానికి కొన్ని టేన్ని వంగిపోగా, మరికొన్ని నేలకూలినట్లు సమాచారం. దెబ్బతిన్న ప్యానెళ్ల కారణంగా విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. చుట్టుపక్కల గ్రామాల్లో వనిపాక, ఉత్తటూరు, ఇస్కిల్లా మామిడి తోటలో కరెంటు స్తంభాలు నేలకులాయి.పునరుద్ధరణకు చర్యలు, నష్టం తీవ్రతపై సాంకేతిక నిపుణులు పరిశీలనలు చేపట్టారు.దెబ్బతిన్న పరికరాల మరమ్మతులు, ప్యానెళ్ల మార్పిడి పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ఈదురుగాలుల కారణంగా సంస్థకు భారీ ఆర్థిక నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు.

## పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని, ఈ సందర్భంగా హమాలీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాధాలు తెలుపుతున్నానని, పూర్తి స్థాయిలో కొనుగోలు పూర్తిచేసుకున్న మండలంలో మొదటి గ్రామం దత్తాయపల్లి అని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ తెలిపారు.



## రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం

### అదనపు జిల్లా కలెక్టర్ భాస్కరరావు ఆగ్రహం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపాలిటీ ప్రభుత్వ వైద్యశాలలో రోగుల పట్ల వైద్యులు చూపిస్తున్న నిర్లక్ష్య ప్రవర్తనపై యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా గురువారం మూడవ వార్డు కౌన్సిలర్ రావుల జంగయ్య అధ్యక్షతన జరిగిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. వైద్య సిబ్బందిని పిలిపించి రోగులకు మంచి ప్రవర్తనతో వైద్యం అందించే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని మందలించారు. ప్రజా సమస్యల పట్ల చర్చించారు. రేవనపల్లిలో కరెంట్ సమస్యల గురించి చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ సీనియర్ ఇంజనీర్ ను ఆదేశించారు. వార్డు సభలో సభ్యులు తమ సమస్యల గురించి వివరించి, పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.అంజన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, మున్సిపాలిటీ సిబ్బంది గ్రామ పారిశుద్ధ్య కార్మికులు వార్డు ఆఫీసర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీంకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లాలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు కొరకు 202627 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 3వ తరగతికి (29) సీట్లు, 5వ తరగతికి (14) సీట్లు, 8వ తరగతికి (14) సీట్లు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలను సూర్యాపేట జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయములో ఉచితంగా పొందాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1లక్ష 50వేలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు), కుల ధృవీకరణ పత్రం, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల యొక్క బోనఫైడ్, పుట్టిన తేది ధృవీకరణ పత్రము, పాస్‌ఫోటో జతచేసి సూర్యాపేట జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులను తేది.10.06.2026 లోపు సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని సూచించారు. ఆలస్యముగా వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవన్నారు. గిరిజన విద్యార్థులు ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడమే టిఎంయు లక్ష్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర మజ్దూర్ యూనియన్ (టియంయు) పనిచేస్తుందని యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బి. పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి జి. అంజయ్య, జిల్లా కార్యదర్శి ఎస్. సుధాకర్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన యూనియన్ సమావేశం పిండిగ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఎల్లప్పుడు ఆర్‌టిసి కార్మికుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం సూర్యాపేట డిపో నూతన కమిటిని ఎన్నుకున్నారు. డిపో చైర్మన్‌గా దంతాల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గరిణే ఏకాంబరము, అధ్యక్షులుగా చింతల రాంబాబు, డిపో కార్యదర్శిగా మాచర్ల లచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా డి. నాగాచారి, కోశాధికారిగా కక్కిరేణి రాంబాబు, గ్యారెజి సెక్రటరీగా మల్లయ్య, మహిళా సంయుక్త కార్యదర్శిగా జి. సైదమ్మ, ముఖ్య సలహాదారులుగా యం. వెంకన్న, కె. సుధాకర్, కె.ఆర్. చారిలతోపాటు పూర్తి కమిటిని ఎన్నుకున్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడిగా నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కృషి చేసిన చల్లమల్ల నరసింహ తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ వేదిక రాష్ట్ర కమిటి చైర్మన్ నరాల సత్యనారాయణ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా చల్లమల్ల నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటి చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామంలో విరివిగా మొక్కలు నాటి హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏక్ పేడ్ మా కీ నామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో ప్రతి ఇంటికి 6 మొక్కలను పంపిణీ చేసి పెంచే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, జీవ వైవిధ్య కోఆర్డినేటర్ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మాగి మీనాక్షి, మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు

**ప్రజాపక్షం/గుండాల**; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో గురువారం గ్రామ సభ సర్పంచ్ గూడెపు కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలోని తాగు నీటి సమస్య, వీధి దీపాలు, మురుగు కాల్వల నిర్వహణ, డ్రైనేజి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలిపారు. రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ కూడా ప్రారంభమైన నేపథ్యంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కూడా చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, అన్ని శాఖల అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వలస పత్తి గింజలతో రైతుల పరేషాన్




**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలో వలస పత్తి గింజలతో రైతులు పరేషాన్ చెందుతున్నారు. విత్తనాలు ఎక్కడ తక్కువ ధరకు వస్తే రైతులు అక్కడ పత్తిగింజలను కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు, రైతులు చెబుతున్నారు. జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల, గుంటూరు, భూత్పూర్, హైదరాబాద్ వంటి నగరాలలో ఎక్కడ తక్కువ ధరకు దొరికితే రైతులు వాటిని కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు ఆలోచన చేసి పత్తి విత్తనాలను కొనే ముందు దుకాణాలకు ప్రభుత్వ అనుమతి ఉన్నదా లేదా అని ఆరా తీసి విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా రశీదును పొందాలని అధికారులు సూచిస్తున్నారు. రైతులు తక్కువ ధరలకు వస్తున్నాయని నాసిరకమైన విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని వ్యవసాయ అధికారులను సంప్రదించి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి విత్తనాల ధరను 901గా నిర్ణయించిందని దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు.

**నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి...**

రైతులు నాణ్యమైన పత్తి విత్తనాలనే గుర్తింపు పొందిన దుకాణాలలో కొనుగోలు చేయాలని ఏవో లక్పతి నాయక్ రైతులకు సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని ఎక్కడపడితే అక్కడ పత్తి విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని హెచ్చరించారు. ఇప్పటికే మండలంలోని అన్ని ఫర్టిలైజర్ దుకాణాల యాజమానులకు సూచించామని తెలిపారు. నకిలి విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు.

## ప్రత్యేక వార్డు సభలలో ప్రజలు భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వార్డు సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించి పౌర సేవలను మరింత మెరుగుపరచడమే ప్రధాన ఉద్దేశమని మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలి విడతగా 12 డివిజన్లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలోని 48 డివిజన్లలో నాలుగు విడతలుగా వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 4న 12 డివిజన్లు, 6న 12 డివిజన్లు, 8న 12 డివిజన్లు,10న 12 డివిజన్లలోప్రత్యేక వార్డు సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించడం, ప్రజల సూచనలు స్వీకరించడం పౌర సేవలను మరింత మెరుగుపరచడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది,శానిటరీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎడిఎగా విజయేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/నకిరేకల్:** వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ)గా తిప్పన విజయేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు మైనార్టీ జిల్లా శాఖ అధికారిగా పనిచేశారు. బదిలీపై నకిరేకల్‌కు వచ్చిన ఆయన, ఇన్‌చార్జి ఏడీఏగా విధులు నిర్వహించిన మహమ్మద్ జానీమియా నుంచి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏడీఏ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులు గరిష్ఠంగా మూడు ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేసి, మిగిలిన భూమిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. పత్తి రైతులు అంతర పంటగా కంది సాగు చేయడం మంచిదన్నారు.ఈ నెల 6,8,10 తేదీల్లో జరిగే గ్రామసభల్లో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల ప్రణాళికపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ నెల 6న కోహెడలో నిర్వహించే కార్యక్రమానికి నకిరేకల్ వ్యవసాయ డివిజన్ పరిధిలో 28 బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులందరూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో నకిరేకల్ వ్యవసాయ అధికారి మహమ్మద్ జానీమియా పాల్గొన్నారు.

## ఆర్‌పిఎస్ బకాయిలు వెంటనే చెల్లించాలి

### రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఎండీకి వినతి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పదవీ విరమణ పొందిన టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన ఆర్‌పిఎస్2017 బకాయిలను వెంటనే చెల్లించడంతో పాటు 2021 వేతన సవరణను అమలు చేయాలని టీజీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ డిపో అధ్యక్షుడు బాసాని వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు యూనియన్ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బాసాని వెంకటయ్య మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తక్కువ ఈపీఎఫ్ఓ పెన్షన్‌తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వయోవృద్ధులైన రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు.ఆర్‌పిఎస్2017 ప్రకారం రావాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, డిఫరెన్స్ అమౌంట్లు, ఏరియర్లను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తార్నాక ఆసుపత్రిలో గతంలో రెండు నెలలకు సరిపడా మందులు అందించేవారని, ప్రస్తుతం ఒక నెలకు మాత్రమే మందులు ఇస్తున్నారని తెలిపారు. నాన్ సప్లై పేరుతో అవసరమైన మందులు అందక రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు 2013, 2017, 2021 పే స్కేల్స్‌కు సంబంధించిన పీఎఫ్ ఏరియర్లను ఈపీఎఫ్ఓ కార్యాలయానికి పంపిస్తే రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ఎస్ఆర్‌బీఎస్‌కు 11 శాతం ఫిక్సేషన్ అమలు చేసి,కనీస పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేవీఎస్ రెడ్డి,ఆర్. సీతారాములు,ఎండీ సర్దార్, సీహెచ్ బిక్షమయ్య,కె.మైసయ్య, ఎండీ అన్వర్,సీహెచ్ రాములు, ఎండీ ఇబ్రహీం, ఎండీ గౌస్, పి.బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ నిర్మాణాలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామంలోని అన్ని వార్డులలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ నిర్మాణాలు చేపడతామని సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ఆయన 9వ వార్డులోని వాసవి బజార్‌లో స్థంభించిన మురుగు నీటి అండర్ గ్రౌండ్ లను సిబ్బంది చేత శుభ్రం చేయించి, కూరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ వార్డులో అండర్ గ్రౌండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని పనులు మొదలయ్యాయని తెలిపారు. వాసవి బజార్, సంఘం బజార్‌లలో అండర్ గ్రౌండ్‌లను నిర్మించేందుకు త్వరితగతిన పనులు చేస్తున్నామని అన్నారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహిస్తున్నామని ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని వార్డులలోని సమస్యలను తెలియజేసినట్లయితే తక్షణ పరిష్కారం చూపుతామని అన్నారు.

## కొత్త స్కీములకు కోట్లు.. రైతుల రుణమాఫీకి పైసల్లేవా?



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం కొత్త స్కీములకు బడ్జెట్లో వందల కోట్లు కేటాయిస్తూ.. రైతుల రుణమాఫీ, రైతుబంధును విస్మరించడం విచారకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పార్టీ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సీజన్ వస్తున్నా ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. పెరిగిన ఎరువుల ధరలతో రైతులు నష్టపోతున్నారని, మార్కెట్లో డి ఏ పి, పచ్చరొట్టె విత్తనాలు అందుబాటులో లేవన్నారు. సాగును ముంచే యూరియా యాప్‌ను రద్దు చేసి పాత విధానాన్ని తేవాలన్నారు.మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లెలను సందర్శించి పంటల సాగుపై రైతులకు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

## మానసిక అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మానసిక అనారోగ్యంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. మృతుడి తల్లి బండారు ఇందిరాదేవి, ఎస్ఐ ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా టాకీస్ సమీపంలో నివాసం ఉంటున్న బండారు బాలకృష్ణ (42) బుధవారం సాయంత్రం ఇంటి నుండి బయలుదేరి మున్సిపల్ కార్యాలయం వెనుకాల ఉన్న నక్షత్ర అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న తన చెల్లెలు రాణి వద్దకు వెళ్లాడు. అదే అపార్టుమెంట్ 5వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం అపార్టుమెంట్ సమీపంలోని కింది భాగంలో ఉన్న చెట్లలో గుర్తు పట్టని విధంగా పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బండారు బాలకృష్ణగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. గత కొంతకాలంగా అతడు మానసిక పరిస్థితి బాగోలేకపోవడంతోనే ఆత్మహత్యకు పాల్పడట్లు స్వయంగా అతడి తల్లి తెలుపగా కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారి జావేద్ అన్నారు. పచ్చరొట్టె ఎరువైన జీలుగు విత్తనాలను వానాకాలం సీజన్‌లో రైతులు 50శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. జీలుగ సాగు చేయడం వల్ల సేంద్రియ పదార్థం పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గి ఖర్చు తగ్గుతుందన్నారు. మట్టిలో సూక్ష్మ జీవులు సంఖ్య పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. జీలుగు విత్తనాలు కావాలనుకునే రైతులు పట్టదార్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్ళడం హర్షణీయం

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు గౌరవ సంక్షేమ అంశములపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేశవరావు కమిటి దృష్టికి పలు సమస్యలతోపాటు సమస్యల పరిష్కారంపై నోటు అందజేయడం తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తీసుకెళ్లడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ ఉద్యమకారులు పాలవరపు సంతోష్, మొహ్మద్ నసీరుద్దీన్, శంకరమంచి రవీందర్ శర్మ, దుగ్యాల రవీంద్రరావులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు గౌరవ సంక్షేమంపై కమిటి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా విధివిధానాలు రూపొందించి ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో ఐద్వా జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు జీవితం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, మేకనబోయిన సైదమ్మ, జూలకంటి విజయలక్ష్మి, షేక్ ఖాజాబీ, యానాల సుశీల, పిండిగ నాగమణి పాల్గొన్నారు.

# మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభం

**ప్రజాపక్షం/డిండి**; సాంప్రదాయ పంటల కంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు అడుగులు వేయాలని ప్లాంటేషన్ అధికారి బొల్లంపల్లి శేఖర్ పిలుపునిచ్చారు. గుండ్లపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటేడ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొర్ర పాండునాయక్, కొర్ర ప్రియాంకకు చెందిన 10 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ప్లాంటేషన్ అధికారి బొల్లంపల్లి శేఖర్, పతంజలి కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసాగులో అత్యంత శాస్త్రీయమైన ట్రయాంగిల్ సిస్టమ్ విధానాన్ని పాటిస్తూ ఎకరానికి 57 మొక్కల చొప్పున నాటుతున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో పతంజలి, ఫుడ్స్ ప్రతినిధులు, స్థానిక రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవా



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు లేవా అని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ ఆర్డీవో కు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి హక్కుల సాధన సమితి,బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలకు వేలకోట్లు రూపాయలు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి పేద మధ్య తరగతి విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చ చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక కాలేజీలు మూతపడ్డాయని మరికొన్ని కాలేజీలు మూతపడే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్నికల సందర్భంగా విద్యార్థులకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటిలు అందిస్తామని, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు బకాయిలు లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యల్లావుల రాములు, ఇందిరమ్మ, లలిత, కంబాల శ్రీనివాస్, చిలకరాజు శ్రీను, నవ్య, యల్లావుల రమేష్, అజ్మీర చందు, కొమ్రరాజు వెంకట్, మేకల సైదయ్య, సోమగాని బిక్షం, నగేష్, రాథోడ్, బత్తిని శ్రీనివాస్, శంకర్‌నాయక్, భరత్, సైదా, మోదాల గోవింద్, రాళ్లబండి రామారావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, రమణ పాల్గొన్నారు.

# టియుడబ్ల్యుజె జిల్లా కోశాధికారిగా రఘుమయ్య ఎన్నిక



**ప్రజాపక్షం/మర్రిగూడ** : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజేఐజేయూ) నల్లగొండ నూతన జిల్లా కోశాధికారిగా మండలానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక జర్నలిస్టు ఆకుల రఘుమయ్య ఎన్నికయ్యారు.యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత అలీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడింది.నూతన జిల్లా కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రఘుమయ్యను రాష్ట్ర, జిల్లా నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే స్థానిక జర్నలిస్టులు,ప్రజా సంఘాల నాయకులు,రాజకీయ ప్రముఖులు, మిత్రులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆకుల రఘుమయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సుబ్బారావు అకాల మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మానవ హక్కుల నేత, పీడిత ప్రజల హక్కుల బాటసారి పి.సుబ్బారావు అకాల మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం మిర్యాలగూడ ప్రాంతంలో ఒక వటవృక్షం కూలినట్లుగా మేముబాధపడుతున్నామన్నారు. సుబ్బారావు సారు కమిట్‌మెంట్‌ను ముందుకుతీసుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. వారు మిర్యాలగూడ ప్రాంతంలో ఎన్నో కార్యక్రమాలను శ్రమకూర్చి నిర్వహించారన్నారు. మిర్యాలగూడ ప్రాంతానికి విలువలు నేర్పినవ్యక్తిఅన్నారు.ప్రజా సమస్యలను తన వ్యక్తిగత సమస్యలుగా భావించి చివరి శ్వాస వరకు పోరాడిన అరుదైన ప్రజా నాయకుడు సుబ్బారావు గారన్నారు. హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా నిర్భయంగా ప్రశ్నిస్తూ, బాధితుల పక్షాన నిలబడిన నిబద్ధత కలిగిన ఉద్యమకారుడని కొనియాడారు. ప్రజలలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సుబ్బారావు ఆశయాలు, విలువలు, పోరాట స్ఫూర్తి రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన దారిలోనే హక్కుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించేందుకే గ్రామసభలు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేం దుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మోటకొండూర్ మండల ప్రత్యేక అధికారి నర్సింహా తెలిపారు. ఆయన గురువారం 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో బాగంగా ఆరెగూడెం, గిరబోయిన గూడెం, దిలావర్ పూర్, ఇక్కుర్తి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇందిర, తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్, ఎంపిఓ చంద్రశేఖర్, ఎంఈఓ రఘురాం రెడ్డి, ఎపిఓ గోవార్ధన్, ఎపిఎం ఆనంద్, ఎఈపిఆర్ శ్రీనివాస్, ఎఈ హౌజింగ్ కళ్యాన్, సర్పంచ్‌లు భూమండ్ల జయమ్మ పాల్గొన్నారు.



# ఖబర్ధార్ జనసేన నాయకుల్లారా

**ప్రజాపక్షం/దేవరకొండ**; ఈనెల 02వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దేవరకొండ మండలం కొర్రతండా గ్రామ పంచాయతీకి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కొర్ర చందుపై చర్యలు తీసుకోవాలని గురువారం దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐ వెంకట్‌రెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్, రాజు, మోతిలాల్, హరీష్, చరణ్, రమేష్ పాల్గొన్నారు.





# హర్షిత ప్రతిభకు వీరేశం ప్రోత్సాహం

**ప్రజాపక్షం/నకిరేకల్** : పట్టణంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పొట్టబత్తుల హర్షిత బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి ప్రతిభ చాటింది.ఈసందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమెను అభినందించారు.హర్షితను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమె ప్రతిభను ప్రోత్సహిస్తూ రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అన్నారు. హర్షిత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చౌగోని శ్రీనివాస్,ఘన్నాల శ్రీనివాస్ రెడ్డి,సాయి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రతినిధి శంకర్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఒకసారి వాడే ప్లాస్టిక్ సంచులు,కప్పులు,ప్లేట్లు, స్ట్రాలు, కట్లరీ తదితర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు నేల, నీరు, గాలి నాణ్యతపై చూపుతున్న దుష్ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి,రాష్ట్ర కాలుష్య నియంత్ర మండలి ప్రతినిధి మౌనిక,ఎన్ఎస్ఎస్ పిఓలు రామచంద్రు,విజయ్ కుమార్, ఆనంద్, శ్రీధర్,రమేష్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ఉచిత కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన లభించిందని వార్డు కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 31వ వార్డులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరంలో వాసన్ లేజర్ కంటి ఆసుప్రతి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వారు శిభిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేశారు. వాటి ద్వారా రెండు నుంచి నాలుగు సంవత్సరాల వరకు ఎప్పుడైన ఆసుప్రతికి వస్తే ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఆసుపత్రి వారు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని, శుక్లం వంటి కంటి వ్యాధులకు తక్కువ ఖర్చులో వైద్యం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధనచారి, నిస్సి, శంకర్ పాల్గొన్నారు.





# అభాగ్యుల ఆరాధ్యదైవం మంత్రి ఉత్తమ్

**ప్రజాపక్షం/పాలకవీడు:** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అప్పులు చేసిప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అభాగ్యులకు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరాధ్యదైవంగా నిలుస్తున్నారని మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా కార్యదర్శి, ఉత్తమ్ సోషల్ మీడియా వారియర్ మీసాల ఉపేందర్ కొనియాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం పాలకవీడు మండల కేంద్రానికి చెందిన మేకల ఆంజనేయులు కొంతకాల క్రితం అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ నేపథ్యంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 21వేల రూపాయల చెక్కును లబ్ధిదారుడు ఆంజనేయులుకు అందజేశారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో వార్డు నెంబర్ కొడపాక అక్షిత గారి తండ్రి అకాల మరణానికి చింతిస్తూ గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నారా నాగరాజు గౌడ్, పల్లెపాటి అనిల్, గుంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బట్టల పంపిణీ



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామసర్పంచ్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు దుస్తులు అందించినారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల యొక్క సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడుదుద్ల అనుష రమేష్, వార్డు మెంబర్స్ కట్ట భాను శ్రీ సతీష్ రెడ్డి, పడాల లక్ష్మి, జెల్ల సూర్యకళ, కంకాల అర్చన, సంగిశెట్టి మహేష్, గాదె యాదగిరి, పున్న వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది తుంగ యాదగిరి, కంకల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్ నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు ఇన్‌ఛార్జి కోల్లపూడి యోహాన్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డు తిలక్ నగర్‌కు చెందిన వద్దూనపు అంజమ్మ సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 60వేల రూపాయల చెక్కును మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్ ల ఆదేశాల మేరకు కోళ్ళపూడి యోహాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, కోళ్లపూడి కాంతయ్య, లచ్చుమళ్ల సైదులు, ముప్వబాబు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రగతి ప్రణాళిక



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ తహసిల్దార్ బండి కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అరుణకుమార్‌దేశ్‌ముఖ్, మండల పరిషత్ అధికారి లావణ్య, ఉప సర్పంచ్ నాగయ్య, ఎపిఎం, పంచాయతీ కార్యదర్శి మేకపోతుల వెంకయ్య, వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ యరగాని బిక్షం, చిమట సైదులు, యరగాని గురువయ్య, అదెమ్మ పాల్గొన్నారు.



**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ...**

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా భువనగిరి మండలంలోని అనంతరం గ్రామంలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి శోభ రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి హాజరైయారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్ లు ర్యాకల సంతోష్‌శ్రీనివాస్, పలువురు సర్పంచ్‌లు, ఇంచార్జ్ ఎంపీడీవో దినకర్, ఏపీఓ బాలస్వామి, ఏపీఎం మల్లేష్, మండల అధికారులు పాల్గొన్నారు. అలాగే తాజ్పూర్, హన్మాపూర్, మన్నె వారి పంపు, వడపర్తి, బిఎన్ తిమ్మాపూర్, బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి గ్రామాలలో గ్రామసభలు జరిగాయి.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు. గురువారం మండలంలోని జమిలాపేట మహాదేవపూర్ గ్రామాల్లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రజలకు మంచినీటి, విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పారిశుద్ధ్య, బడిబాట కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సీఐ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ దండం అనిత ప్రభాకర్, మాజీ ఎంపిటిసి కొమ్మిడి ప్రభ సుభాష్ రెడ్డి, ఇందిరామ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



**పర్యావరణాన్ని కాపాడుకోవాలి**

**ప్రజాపక్షం/ హాలియా:** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5వ దశలో ఒకటి, రెండు, మూడు వార్డు సభ్యులు, ప్రజలతో కలిసి హాలియాలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను పొందుతూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు అవార్డ్ కౌన్సిలర్లు దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, రెండో వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ, మూడో వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,శ్రీహరి,శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో బాగంగా ఈనెల 4, 6, 8, 10 తేదీలలో వార్డు సభలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం, మరియానంద పాఠశాలలో 1,7,8 వార్డుల ప్రజలతో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే వర్షకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వార్డు ప్రజలు, కార్యాలయ సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** స్వచ్ఛమైన గ్రామాలు, సురక్షితమైన తాగునీటి వనరుల పరిరక్షణతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్),జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 5 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా గురువారం నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ అంశాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీనివాసన్,ఎంపీడీవో ఉమేష్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ప్రత్యేక అధికారి గౌతమ్,ఉప సర్పంచ్ శిరీష,పాలక మండలి సభ్యులు వడ్డేగోని రామలింగం,పల్లెపాటి సైదులు,ఆమనగంటి ఐలయ్య,జిల్లా మహేష్,మేడబోయిన రాంబాబు,మంగమ్మ,మేడబోయిన శ్రీను,బషీర్, మంద గిరి పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై పునరాలోచించాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఖరీఫ్ పంటకు రైతులు వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై పునరాలోచించాలని గరిడేపల్లి ఎపిఓ రాతికింది సురేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గారకుటతండా గ్రామంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక ముగింపు గ్రామ సభలో సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన నిమ్మ, పామాయిల్, బత్తాయి తదితర పంటలకు ఉపాధి హామీ పథకం కింద మొక్కలు అందజేసి వాటి సంరక్షణకు ప్రభుత్వ రాయితీ మంజూరు చేస్తుందన్నారు. విద్యుత్ సమస్యలపై ఎఈ భూక్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక లైన్‌మెన్ దృష్టికి తీసుకవచ్చి పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి, గరిడేపల్లి మాజీ సర్పంచ్ సైదానాయక్, శ్రీనివాస్, వార్డు సభ్యులు సైదా నాయక్, సక్కి, ఝాన్సీ, జయరాం, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు పోరాటాల పురిటిగడ్డ గరిడేపల్లి మండల కేంద్రంలో జూన్ 10, 11 తేదీలలో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి మహాసభల విజయవంతానికి ఆర్థిక సాయం చేయాలని కోరుతూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 10న మండల కేంద్రంలో జరిగే బహిరంగ సభ జరుగుతుందని ఈ మహాసభకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం బి.వెంకట్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టెపు సైదులు, జంపాల స్వరాజ్యం, పోసనబోయిన హుస్సేన్, సోంపంగు జానయ్య, దోసపాటి బిక్షం, రామకృష్ణారెడ్డి, మండవ సైదులు పాల్గొన్నారు.

# సుబ్బారావుకు టిజెఎస్ నివాళి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అలుపెరగని మానవ హక్కుల పోరాట యోధుడు,మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకులు పి.సుబ్బారావు పార్థివదేహానికి తెలంగాణ జన సమితి జిల్లా శాఖ నివాళులర్పించింది.పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి జోహార్లు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ జెండా గద్దె కూల్చివేత..

**ప్రజాపక్షం/నందికొండ :** మున్సిపాలిటీ పరిధిలోని సాగర్ పైలాన్ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల నిర్మించిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా గద్దెను గురువారం నందికొండ మున్సిపల్ అధికారులు కూల్చివేసిన ఘటన రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది.అధికార పార్టీ నేతల ఒత్తిడితోనే ఈ చర్య తీసుకున్నారని టీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అదే ప్రాంతంలో ఇతర పార్టీల జెండా గద్దెలు ఉన్నప్పటికీ వాటిని ముట్టుకోకుండా తమ పార్టీ గద్దెను మాత్రమే కూల్చివేయడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఘటనను నిరసిస్తూ టీఆర్ఎస్ నాయకులు నందికొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.ఈ ఆందోళనలో జిల్లా ఇన్‌చార్జి విక్రాంత్ రెడ్డి, నాగార్జునసాగర్ ఇన్‌చార్జి బాలు నాయక్,నాగార్జునసాగర్ అబ్జర్వర్ బొడ్డుపల్లి లింగం,ఉమా మహేశ్వరి,దేవరకొండ ఇన్‌చార్జి శివ నాయక్, ఇన్‌చార్జి డి.సరిత,అబ్జర్వర్ బొల్లంపల్లి సందీప్‌తో పాటు నాయకులు సోమయ్య,కిషోర్,మంగ్య,సైదీ,చంద్ర,భామిని,చాతు పాల్గొన్నారు.



## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా పాలప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10,11, 31, 32,,33,34,41 వ డివిజన్ లలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఇందిరా మహిళా శక్తి పథకం కిం ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా పావలా వడ్డీ రుణాలను అందజేస్తుందని తెలిపారు.ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదర్శంగా నిలవాలని సూచించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,11వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్,33 వ డివిజన్ కార్పొరేటర్ రేగట్టే అండాలు లింగస్వామి,34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి,రాక్ హిల్స్ కాలనీ అధ్యక్షుడు సోమన బోయిన నరసింహ యాదవ్, ఆబిద్,ఫకీర్, వెంకటరెడ్డి, అంజయ్య, సుదర్శన్, కాలనీ మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలు అమలు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలప్రగతి ప్రణాళికల అమలులో భాగంగా గురువారం మాద యడవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.గ్రామ ఇంచార్జి సర్పంచ్ పైళ్ళ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.అలాగే గ్రామంలో కొత్త మురుగు కాలువల నిర్మాణ పనులు త్వరలో పూర్తవుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. గ్రామంలో నెలకొనే సమస్యలను వెంటనే పరిష్కరించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతమ్ రెడ్డి,వార్డు సభ్యులు సామ మహేశ్వరి శాంతి రెడ్డి,గదపాటి శంకర్,ముప్పిడి పద్మ సైదులు, జాల శంకర్ ప్రసాద్,ఉడుగు చిరంజీవి, వెల్లంల కృష్ణవేణి లింగారెడ్డి, ప్రజాప్రతినిధులు, మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రసాభాసగా మేళ్లచెరువు గ్రామసభ

### అధికారులను నిలదీస్తూ ప్రశ్నల పర్వం కురిపించిన గ్రామప్రజలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మేళ్లచెరువులో ఉదయం పది గంటలకు స్థానిక రైతువేదికలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు సర్పంచ్ బచ్చు పద్మావతి అధ్యక్షతన వహించగా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఈ సభలో గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నించారు. ప్రజలు తమ సమస్యల విషయంలో అధికారులను నిలదీయటంతో సభ రసాభాసాగా మారిపోయింది. సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకుండా కార్యాలయ సంబంధించిన ఉద్యోగిని పంపగా ప్రజలు ప్రశ్నలతో విరుచుకపడ్డారు. గ్రామంలోని రైతులు ముఖ్యంగా రెవిన్యూ విషయంలో తమకు సంబధించిన 1057 సర్వే నెంబర్‌లో భూమిని తమకు తెలియకుండా 22ఏ నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టారని అధికారులను నిలదీశారు. అధికారులు ప్రజలకు సమధానం చెప్పకుండా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయంలో వివరించాలని అంటూ తప్పుకున్నారు. ప్రజలు మాత్రం తహసిల్దార్‌ను ఇక్కడకు రప్పించాలని నినాదాలు చేశారు. మా భూమిని అన్యాయంగా నిషేదిత జాబితాలో ఎందుకు చేర్చారని, సుమారు 150 మంది రైతులకు చెందిన 220 ఎకరాల భూమిని 22ఏ నిషేదిత జాబితాలో ఎందుకు చేర్చారని అధికారులను నిలదీశారు. అనంతరం రైతులంతా కలిసి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి రైతులు తమ భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించి తమకు న్యాయం



చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

**నామమత్రంగా గ్రామసభ**

గ్రామసభ అంటే వివిధ రకాల శాఖలకు చెందిన అధికారులు వస్తారు కదా అని ప్రజలు అశలతో తమ సమస్యలను చెప్పుకుందామని వస్తే అక్కడ ప్రజలు చుక్కెదురైనట్లు అయిందని అంటున్నారు. గ్రామసభకు అన్ని శాఖల అధికారులు వస్తారు అనుకుంటే రాకుండా కింది స్థాయి అధికారులను పంపించి సమస్యలపై అవగాహన లేని అధికారులను పంపించి ఆశల మీద నీళ్లు చల్లి తూతూ మంత్రంగా గ్రామసభలను నిర్వహించారు.

**మధ్యలోనే జారుకున్న అధికారులు**

సభలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారులు మధ్యలోనే జారుకున్నారరు. సమస్యల మీద వినే ఓపిక కూడా అధికారులకు లేదని అంటూ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. సమస్యలు విని ఎవరూ ఏమీ సమస్యలు చెప్పారు. అని రిజిస్టర్ చేసుకోవడం లేదని అంటూ ఇలాంటప్పుడు గ్రామసభలు ఎందుకు నిర్వహిస్తున్నారని అంటూ ప్రజలు అధికారులను ప్రశ్నించారు.



## టియుడబ్ల్యూజె నల్లగొండ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజే(ఐజెయు)జిల్లా మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు విరాహతాళి,రాష్ట్ర కార్యదర్శి రామనారాయణ,జిల్లా అధ్యక్షుడు,గార్లపాటి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి,ల సమక్షంలో నల్లగొండ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డివిజన్ అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి(సాక్షి), ఉపాధ్యక్షులుగా చింత యాదగిరి(లోకల్ గైడ్ తెలంగాణ),తెల్గమళ్ల దశరథ (ప్రజాపక్షం),ఉయ్యాల లింగయ్య (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా కత్తుల యాదగిరి (ఆంధ్రజ్యోతి),సహాయ కార్యదర్శులుగా సయ్యద్ (మనం),కట్ట సుధాకర్ (ఈనాడు),కోశాధికారిగా సోమచంద్రశేఖర్ (మన సాక్షి),లతో పాటు మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యాదగిరిలు మాట్లాడుతూ సంఘ పటిష్టత తో పాటు జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పోరాడుతామన్నారు, అలాగే జర్నలిస్టుల ఐక్యత కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తామన్నారు.

### టియూడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శిగా యాదయ్య ఏకగ్రీవం



నకిరేకల్‌లోని వినాయక బ్యాంక్వెట్ హాలులో జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభలో నూతన జిల్లా సహాయ కార్యదర్శిగా జిల్లా యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని,ఐజేయు సంఘాన్ని బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో విలేకరుల సమస్యలపై పోరాడతానని యాదయ్య పేర్కొన్నారు.

## గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**ప్రజాపక్షం/చింతపల్లి :** గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తాహసీల్దార్ విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని ధైర్యపురి గ్రామ సభ శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ వాంకుడోతు అనితా దాసు అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామసభకు తాహసీల్దారు విజయలక్ష్మి, ఎంపిడిఓ సుజాత, మండల వ్యవసాయధికారి శ్రావణకుమారి ముఖ్యతిథులుగా హాజరయి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాలభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం సమస్యలను మండల అధికారుల దృష్టికి తీసుకవచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, ఉపసర్పంచ్ చందర్‌నాయక్, బిచ్యానాయక్, వార్డుభ్యులు షాహెద, శంకర్, వెంకటయ్య, జాంపా తదితరులు పాల్గొన్నారు.

